క్లుప్తంగా

జోరుగా ఉపాధిహామీ పనులు



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : తాడ్వాయి మండలంలోని వివిధ గ్రామాలలో ఉపాధిహామీ పనులు జోరుగా జరుగుతున్నాయి. చెరువులలో ఉన్న మట్టిని తొలగించి ట్రాక్టర్లలో తమ పంటపొలాలకు తరలిస్తున్నారు. తాడ్వాయితో పాటు ఎండ్రియాల్, చిట్యాల, బ్రాహ్మణపల్లి తతదితర గ్రామాల్లో ఉన్న చెరువుల్లో పేరుకుపోయిన పూడిక మట్టిని తొలగిస్తున్నారు. మండలంలో 9,730 జాబ్‌కార్డులు ఉండగా 1,200మంది కూలీలు పనిచేస్తున్నారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి రెండు వేల నుంచి మూడు వేల మంది కూలీలు హాజరవుతారని అధికారులు తెలిపారు.

రైతులకు రుణమాఫీ ప్రకటించాలి



భిక్కనూరు : రైతులకు వెంటనే రూ. 2 లక్షల రుణమాఫీ ప్రకటించి కొత్తగా రుణాలను ఇవ్వాలని భిక్కనూరు రాజంపేట మండలాల సింగిల్‌విండో చైర్మన్లు నల్లవెల్లి అశోక్, ఎనుగు వెంకట్‌రెడ్డి, అలకొండ వెంకట్‌రెడ్డి, నాగార్తి భూంరెడ్డి డీసీసీబీ చైర్మన్ రమేశ్‌రెడ్డిని కోరారు. శనివారం వీరందరూ నిజామాబాద్‌లో డీసీసీబీ చైర్మన్‌గా ఎన్నికైన రమేశ్‌రెడ్డిని సన్మానించారు. రైతులకు రుణమాఫీ ప్రకటించడంతో పాటు నూతన రుణాలను ఇవ్వాలని అసైన్డు భూములకు రుణాలు ఇవ్వాలని, ఇటీవల వడగండ్ల వానకు నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ. 25వేల పంటనష్టంను ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు.

యువతి వివాహానికి సాయం



భిక్కనూరు : మండలంలోని కాచాపూర్ గ్రామంలో నిరుపేద యువతి నిమ్మ రేఖ వివాహానికి గ్రామానికి చెందిన పలువురు శనివారం ఆర్థికసాయం అందజేశారు. మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షుడు మర్రిమహిపాల్ రూ. 6,600 విలువ జేసే వెండి పట్టీలు, మోతే కిష్ట రెడ్డి రూ.7,700 బంగారు పుస్తె వెండి మట్టెలు, 2014–2015 పదోతరగతి విద్యార్థులు రూ. 7500, బీజేపీ నేతలు రూ. 6600 విలువ జేసే క్వింటాల్ బియ్యం తోపాటు పలువురు గ్రామస్తులు రూ. 84వేల ఆర్థికసాయం అందించారు.

హరిజనవాడలో..

కామారెడ్డి టౌన్ : జిల్లా కేంద్రంలోని హరిజన వాడకు చెందిన నిరుపేద కుటుంబం సైదుగారి బాలరాజు కూతురు వివాహానికి కావాల్సిన పుస్తె, మట్టెలను కామారెడ్డి మున్నూరుకాపు సేవా సమితి సభ్యులు వితరణ శనివారం చేసారు. వదువు తల్లిదండ్రులకు అందజేశారు. సభ్యులు ఆకుల శ్రీనివాస్, గోపు నర్సింలు, శ్రీనివాస్, రాజు తదితరులున్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోగా ప్రవీణ్‌కుమార్



భిక్కనూరు : మండల పరిషత్ ఇన్‌చార్జి ఎంపీడీవోగా ఎంపీవో ప్రవీణ్‌కుమార్ శనివారం పదవీబాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఎంపీడీవోగా పనిచేసిన సంతోష్‌రెడ్డిని ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. దీంతో జిల్లా పంచాయతీ అధికారులు ఎంపీవో ప్రవీణ్‌కుమార్‌ను ఇంచార్జీ ఎంపీడీవోగా నియమించగా, ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఆయనను ఎంపీపీ గాలిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల కన్వీనర్ ద్యావర సాయిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సన్మానించారు.

గోదామునకు ప్రహరీ నిర్మించాలి



పిట్లం(జుక్కల్): మండలంలోని రాంపూర్ గ్రామం సహకార సంఘం గోదాంలో శనివారం చైర్మన్ శఫ్థంరెడ్డి అధ్యక్షతన చిల్లర్గి వ్యవసాయ సహకార సంఘం మహాజన సభ నిర్వహించారు. మహాజన సభలో గతేడాది చేసిన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం సీఈవో సంతోష్ రెడ్డి సంఘం జమ, ఖర్చులు చదివి వినిపించారు. రాంపూర్ గోదాంకు కాంపౌండ్ వాల్ నిర్మించాలని తదితర తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



తాడ్వాయిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థుల సంబురాలు



రాజంపేటలో..



పిట్లంలో..

హమ్మయ్య.. పరీక్షలు ముగిశాయ్..

జిల్లావ్యాప్తంగా పదోతరగతి పరీక్షలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా విద్యార్థులు పరీక్షలు ముగిసిన సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. ఉత్తమ జీపీఏ సాధిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

– ఎల్లారెడ్డి/పిట్లం/రాజంపేట/కామారెడ్డి రూరల్/నిజాంసాగర్/తాడ్వాయి/పెద్దకొడప్‌గల్



పెద్దకొడప్‌గల్‌లో..



నిజాంసాగర్‌లో..

ఆటో కార్మికులను ఆదుకోవాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న ఆటోడ్రైవర్లు

కామారెడ్డి అర్బన్ : ఆటోడ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కామారెడ్డి జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ జేఏసీ నాయకులు శనివానం కామారెడ్డి ఎమ్మెల్యే, శాసనసభలో బీజేపీ పక్ష ఉపనాయకుడు కే వెంకటరమణరెడ్డికి వినతి ప్రతం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో జిల్లాలో 20వేల మంది ఆటో కార్మికుల కుటుంబాల జీవితాలు ఆందోళనకరంగా తయారైనట్లు ఆటో జేఏసీ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బి.నర్సింలు, జి.రాజయ్య లు వివరించారు. ప్రభుత్వం ద్వారా నెలకు కనీసం 15వేల జీవనభృతి ఇప్పించాలని డిమాండ్ చేశారు. సీఎంకు చెప్పినా ఫలితం లేకపోవడంతో రాష్ట్రంలో 26మంది ఆటోకార్మికులు మృతిచెందారన్నారు. జిల్లా రవాణాశాఖ అధికారి కార్యాలయాల్లో దళారి వ్యవస్థను నిర్మూలించాలని, బీమా రేట్లు తగ్గించాలని, కార్మికులకు డబుల్ బెడ్‌రూంలను కేటాయించాలని ఎమ్మెల్యే, బీజేపీ పక్ష ఉపనాయకుడు కె.వెంకటరమణ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమం జేఏసీ ప్రతినిధులు హైమద్, ఆర్.కృష్ణ, షిండే సాయిరాం, మహేందర్, సిద్ధరాములు తదితరులున్నారు.

పెంచిన ఫీజును వెంటనే తగ్గించాలి



మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకులు

కామారెడ్డి టౌన్ : తెలంగాణ విశ్వవిద్యాలయంలోని ఎగ్జామినేషన్ బ్రాంచ్ నుంచి సర్టిఫికెట్లను జారీ చేయడానికి పెంచిన ఫీజులను తక్షణమే తగ్గించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ చరణ్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రూ. 700 నుంచి రూ. 3,500 లకు ఫీజు పెంచడం దారుణమన్నారు. దీంతో పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతారని అన్నారు. ఇప్పటికే స్కాలర్‌షిప్‌లు, మెస్ చార్జీ బిల్లులు రాక విద్యార్థులు అవస్థలు పడుతుంటే ఇలా ఫీజును పెంచడం దారుణమన్నారు. తక్షణమే ప్రభుత్వం, అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు ఖలీల్, రో హిత్, మురళి, సిద్దు, రాకేష్, భరత్ తదితరులున్నారు.

పిల్లల ఎదుగుదలపై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న సూపర్‌వైజర్ లక్ష్మి

నిజాంసాగర్(జుక్కల్): అంగన్ వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లల ఎదుగుదలపై తల్లిదండ్రులతో పాటు అంగన్‌వాడీ టీచర్లు మరింత దృష్టి సారించాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ లక్ష్మి అన్నారు. శనివారం మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ల సెక్టార్ సమావేశంలో ఆమె మాట్లాడారు. చిన్నారుల ఎత్తులు, బరువులు తీస్తూ, రిజిస్టర్లలో పక్కగా నమోదు చేయాలన్నారు. పిల్లల్లో ఎదుగుదల, పెరుగుదల లోపం వస్తే పోషక అహారం అందించేలా తల్లిదండ్రులకు సూచించాలన్నారు. సర్వే వివరాలు ఆన్‌లైన్ చేయాలన్నారు. ఈ సమావేశంలో సెక్టార్ అధ్యక్షురాలు రోజ, లక్ష్మి, ప్రేమీల, విజయ లక్ష్మి, లలిత, శోభ తదితరులున్నారు.

నమో యాప్‌తో విరాళాల సేకరణ



దోమకొండ : మండల కేంద్రంలో శనివారం నమో యాప్ ద్వారా పార్టీకి విరాళాల సేకరణ చేసినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు మద్దురి భూపాల్‌రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్, మండల కిసాన్‌మోర్చా అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు కంది మనోజ్‌కుమార్, నాయకులు రాము, రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వన నర్సరీల పరిశీలన

నిజాంసాగర్(జుక్కల్): జుక్కల్ మండలంలోని మహమ్మదాబాద్, బస్వాపూర్ గ్రామాల్లోని వన నర్సరీలను శనివారం స్థానిక ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. ఆయా గ్రామ పంచాయతీల్లో ఎజీఎస్ నిధులతో ఏర్పాటు చేసిన వన నర్సరీల్లో పిచ్చి మొక్కలు తొలగింపు, చెట్ల సంరక్షణపై కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తగు జాగత్తలు తీసుకోవాలన్నారు.



సమాచారం..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కామారెడ్డి అర్బన్ : విద్యుత్ లైన్ల మరమ్మతు కారణంగా ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కామారెడ్డి పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనున్నట్లు డివిజనల్ ఇంజినీర్ సాలియా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని విద్యానగర్ రోటరీ పార్క్ ప్రాంతం, వాణి నవశక్తి బీడీ కంపెనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకారించాలని డీఈ సాలియానాయక్ కోరారు.

బిచ్కుందలో..

బిచ్కుంద(జుక్కల్) : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆదివారం మరమ్మతులు పనులు చేస్తున్నామని విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ పవన్‌కుమార్ తెలిపారు. పెద్దదేవాడ, చిన్నదేవాడ, సిర్‌సముందర్, పెద్దదడ్గి, చిన్నదడ్గి, దౌల్తాపూర్, ఫత్లాపూర్, కందర్‌పల్లి, రాజుల్లా గ్రామాలలో కరెంటు సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒకటి వరకు సరఫరా నిలిపివేస్తున్నాము ప్రజలు గమనించాలని కోరారు.

ఆధ్యాత్మికం

పంచముఖ లింగ ప్రతిష్ఠాపన ప్రారంభం



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని నెమ్లిలో షిర్డీసాయి ఆలయంలో శనివారం పంచముఖ లింగ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. వేద పండితులు యలమంచి గురురాజ శర్మ ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త పట్లోళ్ల మోహన్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదిసోమవారాల్లో కూడా ప్రత్యేకహోమాలు జరుగుతాయని ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి తెలిపారు.

నల్లపోచమ్మ విగ్రహం..



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : మండలంలోని అడివిలింగాల గ్రామంలో శనివారం నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గణపతి పూజ, గణపతి హోమం కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని శబరి మాత ఆశ్రమంలో ఉన్న వేంకటేశ్వరాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం ఆవరణలో చావ తీశారు. ఈ కార్యక్రమంలో భక్తులు గంగారాం, సిద్దిరాంరెడ్డి, సూర్యం, రాజగౌడ్, వెంకట్‌రెడ్డి, రాంచందర్, బాపురావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సేవలు మరువలేనివి

లింగంపేట(ఎల్లారెడ్డి) : ప్రభుత్వ ఉద్యోగులు చేస్తున్న సేవలు మరువలేనివని జెడ్పీ సీఈవో చందర్‌నాయక్ అన్నారు. శనివారం ఆయన లింగంపేట మండల పరిషత్ ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి విరమణ తప్పదన్నారు. 39ఏళ్లుగా వివిధ హోదాల్లో పని చేసిన మల్లికార్జున్‌రెడ్డి సేవలు అభినందనీయమన్నారు. లింగంపేట మండలంలో అన్ని శాఖలను సమన్వయం చేస్తూ ఐదేళ్లుగా ప్రతీ ఏడాది జిల్లాలో మండలాన్ని టాప్‌గా నిలిపి వరుసగా 5 సార్లు అవార్డులు అందుకున్నారన్నారు. అనంతరం సీఈవో చందర్‌నాయక్ ఎంపీడీవోను ఘనంగా సన్మానించారు. అలాగే ఉపాధిహామీ సిబ్బంది, జీపీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, విద్యాశాఖతో పాటు ఆయా శాఖల సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు.

అలాగే జెడ్పీటీసీ శ్రీలత, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సన్మానించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ నరేందర్, ఎంపీవో శ్రీనివాస్, ఎంఈవో రామస్వామి, ఉపతహసీల్దార్ రాజేశ్వర్, నాగిరెడ్డిపేట, తాడ్వాయి, కామారెడ్డి, ఎల్లారెడ్డి మండలాలకు చెందిన ఎంపీడీవోలు పాల్గొన్నారు.



పదవీ విరమణ చేస్తున్న ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డిని సన్మానిస్తున్న సిబ్బంది

ఏఎస్ఆర్ ఫౌండేషన్ కార్యవర్గం ఎన్నిక



బీర్కూర్‌లో ఏఎస్ఆర్ ఫౌండేషన్ నూతన కమిటీకి నియామకపత్రం అందిస్తున్న సంతోష్



ఎమ్మార్పీఎస్ మండల కమిటీ కార్యవర్గ సభ్యులు

బాన్సువాడ : బీర్కూర్ మండల కేంద్రంలో శనివారం ఏఎస్ఆర్ ఫౌండేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నామని ఏఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్ తెలిపారు. మండల అధ్యక్షులుగా షేక్ అజీమొద్దీన్, ఉపాధ్యక్షులుగా సంగం, మచ్చేందర్, ప్రధాన కార్యదర్శిగా క్యాదరి లింగప్ప, సహాయ కార్యదర్శిలుగా జీవం, గోపాల్, కోశాధికారిగా షేక్ ఎత్తేశం, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నీరడి యాదవ్, సోషల్ మీడియా కార్యదర్శిగా నవీన్‌గౌడ్, సలహాదారులుగా వెంకటేష్, ఇమ్రాన్‌ను ఎన్నుకున్నారు.

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ..

లింగంపేట(ఎల్లారెడ్డి): మండల ఎమ్మార్పీఎస్ కమిటీని శనివారం జిల్లా అధ్యక్షుడు చిట్యాల సాయన్న ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా రాపర్తి సాయిలు, ఉపాధ్యక్షుడు ఎన్ సాయిలు, కార్యదర్శి కర్రల సాయిలు, ప్రచార కార్యదర్శి సీహెచ్ ఆనంద్, కార్యవర్గ సభ్యు లు లస్మయ్య, భీమయ్య, సాయిలు, పర్వయ్య, లింగం, అల్లూరి, దుర్గయ్యలను ఎన్నుకున్నారు.

పంట నష్టాన్ని చెల్లించాలి..



సభలో మాట్లాడుతున్న రైతులు

భిక్కనూరు : ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రూ. 2 లక్షల రుణమాఫీ హామీని వెంటనే అమలు చేయాలని భిక్కనూరు మండలం బస్వాపూర్ సింగిల్‌విండో మహాజన సభలో రైతులు తీర్మానించారు. శనివారం విండో వైస్‌చైర్మన్ మద్ది స్వామి అధ్యక్షతన జరిగిన విండో మహాజన సభలో రైతులు పలు తీర్మానాలను చేశారు. రుణమాఫీని అమలు చేసి ఒక్కో రైతుకు ఎకరాకు రూ. లక్ష రుణాన్ని ఇవ్వాలని, పంటల నష్టంను ఎకరాకు రూ. 35 వేలు చెల్లించాలని అసైన్డ్ భూములకు రుణాలు ఇవ్వడంతో పాటు పంటల బీమా పథకంను ప్రారంభించాలని తీర్మానించారు. ఈ మేరకు తీర్మానం ప్రతిని ప్రభుత్వానికి పంపించారు. సీఈవో మహేశ్వరీ విండో డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

నేటితో గడువు పూర్తి

- ఆస్తి పన్ను వడ్డీపై 90 శాతం మాఫీ
- బల్దియాలో 73 శాతం పన్నులు వసూలు



ఆస్తి పన్ను వసూలు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

కామారెడ్డి టౌన్ : మున్సిపాలిటీలో ఆస్తి పన్నుపై విధించిన వడ్డీపై 90 శాతం మాఫీ గడువు నేటితో(మార్చి 31) ముగియనుంది. ఇప్పటికే పట్టణంలో స్పెషల్ డ్రైవ్‌తో ఆస్తి పన్ను వసూళ్లకు అధికారులు చర్యలు చేపట్టారు. 100శాతం లక్ష్యంతో బకాయిదారులకు నోటీసులకు జారీ చేసినా, ఆస్తులు జప్తు చేస్తామని హెచ్చరించండతో ఇప్పటి వరకు 73 శాతం పన్నులు వసూళ్లు అయ్యాయి.

రూ. 3 కోట్లకు పైగా బకాయిలు

కామారెడ్డి మున్సిపల్‌లో 2023– 24 ఆర్థిక సంవత్సరానికి గాను 7.30 కోట్ల ఆస్తి పన్ను రావాల్సి ఉంది. ఇప్పటి వరకు 73 శాతం పన్నులు వసూళ్లు అయ్యాయి. ఇప్పటికే గృహ యజమానులకు నోటీసులను జారీ చేయగా, మొండి బకాయి దారులకు రెడ్ నోటీసులను సైతం జారీ చేశారు. చాలాఏళ్లుగా మొండి బకాయిదారులు ఉన్నారు. వారి వెంటపడి వసూళ్లు చేస్తూ, కఠినంగా వ్యవహరించినా ఇంకా పట్టణంలో రూ. 3 కోట్లకు పైగా బకాయిలు రావాల్సి ఉన్నాయి. అలాగే ప్రభుత్వ కార్యాలయాల నుంచి రూ. కోట్లలో పన్ను బకాయిలు పేరుకుపోయాయి. వాటికి కూడా నోటీసులు జారీ చేశారు. ప్ర భుత్వ కార్యాలయాల నుంచి పన్నుల చెల్లించడంలో స్పందన కరువైంది. నేటితో వడ్డీపై మాఫీ గ డువు ముగియడంతో మొండి బకాయిదారులు స్పందించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. జిల్లాలోని బాన్సువాడ మున్సిపల్‌లో 77 శాతం, ఎల్లారెడ్డిలో 72 శాతం ఆస్తి పన్నులు వసూళయ్యాయి. సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించా లని మున్సిపల్ కమిషనర్ సుజాత 'సాక్షి'తో తెలిపారు.

అక్కాపూర్‌లో బింబశుద్ధి హోమం



హోమం నిర్వహిస్తున్న భక్తులు

మాచారెడ్డి : మండలంలోని అక్కాపూర్‌లో రాములోరి ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం బింబశుద్ధి హోమాదులను వేదపండితులు ఘనంగా నిర్వహించారు. ఉదయం శాంతి మంత్ర పఠనం, గురు వందనం,గోపూజ కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ ప్రతినిధులు పొన్నాల లక్ష్మారెడ్డి, గడ్డం బాబు, పొన్నాల వెంకట్ రెడ్డి, బాల్ చంద్రం , బట్ట రమేష్ తదితరులున్నారు.

సంక్షిప్తం

నియామకం



ఎల్లారెడ్డి : మత్తమాల గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా సల్మాన్‌ను ఎన్నుకున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుర్మ సాయిబాబా శనివారం తెలిపారు. ఉపాధ్యక్షులుగా సంగయ్య, కార్యదర్శిగా పోచయ్యతో పాటు మిగిలిన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

గుండెపోటుతో కాంగ్రెస్ నాయకుడు మృతి

తాడ్వాయి(ఎల్లారెడ్డి): తాడ్వాయి మండలంలోని కన్‌కల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు తిరుపతిరెడ్డి (41)శుక్రవారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. పార్టీలో చరుకుగా పనిచేసేవారన్నారు. వ్యవసాయం చేసూకుంటూ జీవనం కొనసాగించేవాడన్నారు.

నిబంధనలు పాటించాలి

బీబీపేట: ఎన్నికల వేళ వాహనదారులు నిబంధనలు పాటించాలని ఎస్సై ప్రభాకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై వాహన తనిఖీలతో పాటు డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. సిబ్బంది మల్లేశం, శ్రీకాంత్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

సహకార యూనియన్ చైర్మన్‌కు సన్మానం

కామారెడ్డి టౌన్ : రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్‌గా నియమితులైన మానాల మోహన్‌రెడ్డిని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ రాణా ప్రతాప్ రాథోడ్, నాయకులు భూక్య రాజు నాయక్, రాకేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

మాచారెడ్డి : పాల్వంచ మండలం పోతారం కురుమ సంఘం ప్రతినిధులు శనివారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖల సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాల్వంచ మండల శాఖ అధ్యక్షుడు రమేష్ గౌడ్, బొడ్డు కిషన్, నాగరాజు, కురుమ సంఘం ప్రతినిధులు ఉన్నారు.

బోరు మోటారుకు మరమ్మతులు



బిచ్కుంద(జుక్కల్) : మండలంలోని బండా రెంజల్‌లో మంజీరా నుంచి తాగునీరు సరఫరా చేసే బోరు మోటారుకు మరమ్మతులు చేయించామని జీపీ అధికారులు పేర్కొన్నారు. మంజీరా వద్ద ఉన్న బోరు నీటి మట్టం తగ్గడంతో ట్యాంకులు పూర్తిస్థాయిలో నిండడం లేదన్నారు. ఇతర అవసరాలకు ఆయా వార్డులలో ఉన్న సింగిల్ ఫేస్ మోటారు ద్వార వచ్చే నీటిని వాడుకోవాలని కోరారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను శనివారం తహసీల్దార్ ప్రవీణ్ పరిశీలన చేశారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు కావాల్సిన గదులను, నీటి సౌకర్యం, మరుగుదొడ్లు, ర్యాంప్ వంటి సదుపాయాలను కల్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఆయన వెంట గిర్దావార్ హన్మాండ్లు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలంలోని పలు గ్రామాలలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. మండలంలోని మాల్తుమ్మెద, వదల్పర్తి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ కార్యదర్శి పవన్‌కుమార్ ప్రారంభించారు.